www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 అక్టోబర్ 2025

5

తిరుపతి

రేపు తిరుపతిలో 'ప్రజాస్వామ్య రక్షణ' సదస్సు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఈనెల మూడవ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న రామ తులసి కళ్యాణ మండపంలో ప్రజాస్వామ్య రక్షణకై సదస్సు జరుగుతుందని, ఈ సదస్సుకు సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.నాగరాజు తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించిన కరపత్రాలను యశోద నగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో బుధవారం విడుదల చేశారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్దసంఖ్యలో విచ్చేసి సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు టి.సుబ్రమణ్యం, కె.వేణుగోపాల్, బి.రవి, కెఆర్ఎస్ మణ్యం, మునిరాజా, పి.బుజ్జి, ఈ.సుజాత, పద్మజ పాల్గొన్నారు.

మా హక్కులకై... పోరాటం..!

నల్లబ్యాడ్జీలతో పింఛన్లు పంపిణీ చేస్తూ...

- ✓ ఇంటింటి సర్వే చేయలేం
- ✓ వలంటీర్ల పనులు మాకొద్దు
- ✓ సమయపాలన లేకుండా విధులు
- ✓ నల్లబ్యాడ్జీలతోనే పింఛన్ పంపిణీ
- ✓ సెలవు రోజుల్లోనూ సమీక్షలు
- ✓ సచివాలయ ఉద్యోగుల 'పోరుబాట'

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'మా హక్కులకై... మా పోరాటం' అంటూ సచివాలయ ఉద్యోగులు పోరాటబాట పట్టారు.. గత ప్రభుత్వ హయాంలో వలంటీర్లు చేసే పనులన్నీ సచివాలయ ఉద్యోగులపై రుద్దడాన్ని నిరసిస్తూ నల్లబ్యాడ్జీలతోనే శాంతియుతంగా అక్టోబర్ 1న సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరి శాంతియుత ఆందోళన ప్రభావం కొన్నిచోట్ల ఆలస్యంగా పింఛన్ల పంపిణీ జరిగింది. ఉన్నతాధికారులు తమ సమస్యలు పట్టించుకోకపోవడం వల్లనే తాము శాంతియుతంగా ఆందోళన చేస్తూనే ఉన్నామని చెప్పారు. ఈ మేరకు జిల్లావ్యాప్తంగా కలెక్టర్కు, ఎంఎల్ఎలకు, ఎంపిడిఒలకు, తహశీల్దార్లకు 'న్యాయమైన కోర్కెలను నెరవేర్చాలి' అంటూ ప్లకార్డులతో నిరసన తెలుపుతూ వినతిపత్రాలను సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యను అర్థం చేసుకుని సానుకూలంగా పరిష్కరించాలని జిల్లాలోని 5,600 మంది గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు కోరుతున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 1.25 లక్షల మంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలు తూ.చ తప్పకుండా పాటించడానికి క్రమశిక్షణగా విధులు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రివర్యులు ఆశయం అయిన విజన్ 2047 సాకారం చేయడానికి శక్తివంచన లేకుండా పనిచేస్తామని సచివాలయ ఉద్యోగులు ప్రకటించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రతిసారి ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం వలన క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురి అవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటింటా తిరగడం వల్ల ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందనేది వారి ఆవేదన. ఇంటింటికీ తిరిగి నిర్వహించే సర్వేలు, ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతశాఖకు అప్పగించాలని ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చారు. సమయపాలనలేని వత్తిడితో పనులు అప్పజెప్పకూడదని సచివాలయ ఉద్యోగులు అంటున్నారు. ముఖ్యంగా శని ఆదివారాల్లో తమకు టార్గెట్లు ఇచ్చి పనులు చేస్తున్నారని, ఆ పనులు చేయకపోతే మెమోలు ఇవ్వడం అన్యాయమని అంటున్నారు. కార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్లు నిర్వహించడం, సెలవులు, పండుగలు, ఆదివారాల్లో బలవంతపు విధులు చేయిస్తున్నారన్నది వారి ఆవేదన.

నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని కోరుతున్నారు. ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాల్సి ఉంది. ప్రస్తుతం అమలవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్కు మార్పు చేయాలని కోరుతున్నారు. జిల్లాల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేసి, పారదర్శక బదిలీలు జరిగేలా ప్రత్యేక విధి విధానాలను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయాలని కోరుతున్నారు.

ఇంటింట సర్వే.. మేం చేయలేం

ప్రజాశక్తి-ఏర్పేడు

'ఇంటింట సర్వే మేం చేయలేం.. మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వాలంటీర్ విధులు మాకు అప్పగించవద్దు' అని ఏర్పేడు మండలంలోని సచివాలయం ఉద్యోగులు బుధవారం ఎంపీడీవో సౌభాగ్యమ్మకు డిప్యూటీ తాసిల్దార్కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఇంటింటికి తిరిగి డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ గాని, మరే ఇతర సర్వేసులైన ఇంటింటికి వెళ్లే విధులు తమకు అప్పగించవద్దనిప్రభుత్వానికి పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి సానుకూలమైన స్పందన లభించలేదన్నారు. ఈ కారణంగా ఏపీ వీడబ్ల్యూఎస్ జేఏసీ రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తాము ఆఫీషియల్ వాట్సాప్ గ్రూపుల నుండి విరమించుకోవాలని నిర్ణయించుకున్నామని, ప్రభుత్వ ఉద్యోగులమై మాకు అప్పగించిన విధులు నిర్వర్తించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటామన్నారు. వాలంటీర్ విధులు తమకు అప్పగించడం బాధాకరమన్నారు. ఇంటింటి సర్వే బాధ్యతలు తొలగించడం, తమ డిమాండ్లపై అధికారిక ప్రకటన వచ్చే వరకూ ఈ కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు.

పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లా మూడవ స్థానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లా మూడవ స్థానంలో నిలిచి బుధవారం సాయంత్రానికి 93.93 శాతం (2,62,995 మందికి రూ.112.84 కోట్ల రూపాయలు) పంపిణీ జరిగినట్లు డిఆర్డిఏ పిడి శోభన్ బాబు తెలిపారు. ప్రధానంగా పింఛన్ల పంపిణీలో తిరుపతి జిల్లాలో పరిశీలిస్తే మున్సిపాలిటీ ఏరియాలు, కొన్ని మండలాల్లో ఆలస్యంగా పింఛన్ల పంపిణీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. సచివాలయ సిబ్బంది వర్క్ టు రూల్ పై జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ కు వినతి ఇచ్చిన నేపథ్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మందకొడిగా సాగినట్లుగా సమాచారం. తిరుపతి శ్రీనివాసపురంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ డబ్బును అందించారు.

'గరం గరం చాయ్' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో బుధవారం 'గరం గరం చాయ్' పుస్తకావిష్కరణ కార్యక్రమం తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రంలో ఘనంగా జరిగింది. ప్రముఖ రచయిత ఆర్.సి.కష్ణస్వామిరాజు రచించిన ఈ పుస్తకాన్ని త్రిపురలోని దమ్మ దీప అంతర్జాతీయ బౌద్ధ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎంపి.నరసింహరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ కష్ణస్వామిరాజు మాండలికాలు, పల్లెపదాలతో చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరికీ సులువుగా అర్థమయ్యేలా రచనలు చేస్తున్నారని కొనియాడారు. సామాజిక మాధ్యమాల్లో రీల్స్ రాజ్యమేలుతున్న ఈ తరుణంలో వాటికి ఏమాత్రం తీసిపోకుండా పొట్టి కథలను రచించడం రచయిత ప్రతిభకు నిదర్శనమన్నారు. తిరుపతికి చెందిన రచయిత, కవి డాక్టర్ ఎం.ధర్మయ్య మాట్లాడుతూ కష్ణస్వామిరాజు తన రచనలతో తెలుగు భాష అనే దీపాన్ని వెలిగిస్తున్నారని చెప్పారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శైలమ్మ పుస్తక సమీక్ష చేశారు. ఈ పుస్తకంలో రచయిత సమాజంలోని విభిన్న కోణాలను స్పృశిస్తూ రచనలు చేశారని చెప్పారు. ఇందులో కుటుంబ సంబంధాలు, కార్యాలయ సంబంధాలు, ప్రస్తుత సమాజంలో వైద్యవిధానం, రాజకీయాలు, పిల్లల విద్య, రైతుల హదయస్పందన, భార్యాభర్తల మధ్య సంబంధాలు తదితర అంశాలను పొందుపరిచి చక్కటి భాషలో అందరూ చదవగలిగేలా పుస్తక రచన చేయడం గొప్ప విషయం అన్నారు. పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ చైర్మన్ డాక్టర్ జిఎస్.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ డి.చంద్రమోహన్, ట్రెజరర్ కె.మధుసూదన్, మాజీ చైర్మన్ డా.సి.స్వరాజ్యలక్ష్మి, సాహితీ ప్రియులు ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు, డాక్టర్ గంగిశెట్టి శివకుమార్, మల్లేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, మన్నవ గంగాధరప్రసాద్, రొడ్డా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు అఖిలభారత మహాసభల లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

డిసెంబర్ 31 నుంచి ఐదు రోజుల పాటు సిఐటియు అఖిల భారత సభలు విశాఖపట్నంలో జరగనున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి తెలిపారు. స్థానిక యశోద నగర్ లోని సిఐటియు జిల్లా కార్యాలయంలో అఖిలభారత మహాసభల లోగోను బుధవారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందారపు మురళి మాట్లాడుతూ దేశంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయని ఆరోపించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 13 గంటల పని విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. గత 13 ఏళ్లుగా కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించడంలో తీవ్రమైన జాప్యం జరిగిందని, ధరలు పెరుగుతున్నంత వేగంగా కార్మికుల జీవన పరిస్థితులు మెరుగుపడకపోవటాన్ని ఆయన తప్పుపట్టారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని, చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆఖరుకు ప్రభుత్వ పథకాలకు అర్హులు కాలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.బాలసుబ్రమణ్యం, జిల్లా నేతలు టి.సుబ్రమణ్యం, వేణుగోపాల్, మునిరాజ, మాధవ్, బుజ్జి, పార్థసారథి, మురళి పాల్గొన్నారు

సిఐటియు నగర నూతన కమిటీ ఎన్నిక

సిఐటియు నగర అధ్యక్షులుగా పి.బుజ్జి, ప్రధాన కార్యదర్శిగా మాధవ్, కోశాధికారిగా డి.పార్థసారథిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.వేణుగోపాల్, టి.సుబ్రమణ్యం, ఎం.రఘు, పి.రమేష్, ఆనంద్, బి.శ్రీరాములు, సహాయ కార్యదర్శులుగా ఆర్.సిద్దు, వి.ప్రభాకర్, నిర్మల్, రవి, నరసింహులు, మురళితో పాటు నగర కమిటీ సభ్యులుగా 41 మందిని మహాసభ ప్రతినిధులు ఎన్నుకున్నారు.

నాపై తప్పుడు కేసులు పెట్టారు

: ఎంపి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

కూటమి ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందిందని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతిలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. టిడిపి అధికారంలో ఉన్నన్ని రోజులు వేధింపులు తప్పవన్నారు. గతంలోనూ రెండుమూడుసార్లు అలాగే చేసిందని, ఇపుడూ కుట్రపూర్వకంగానే తనను అరెస్టు చేసిందన్నారు. తన అరెస్టు వల్ల కన్నవారు కాస్త మనోవేదనకు గురయ్యారు తప్ప మరేమీ జరగలేదన్నారు. రెట్టించిన ఉత్సాహంతో మరింత ముందుకు వెళతానని, వైసిపి కార్యకర్తలకు ఇబ్బందులు కలిగిస్తే వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో ఇంతకంటే ఎక్కువ మాట్లాడలేనన్నారు. జైల్లో తనను తీవ్రవాదుల్లా చూశారని, మొత్తం సిసి కెమెరాల నిఘాలో ఉంచారని, అధికారులపైన తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు రాజేష్, భరత్ పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఈశ్వరమ్మ, సాయిలక్ష్మి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళాసంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఈశ్వరమ్మ, సాయిలక్ష్మి ఎన్నికయ్యారు. తిరుపతి పెద్దకాపులేఔట్‌లోని యుటిఎఫ్ కార్యాలయంలో మంగళవారం మూడవ జిల్లా మహాసభ జరిగింది. సప్తగిరి ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనూ మహిళలకు స్త్రీశక్తి పథకాన్ని అమలు చేయాలని, బస్సుల సంఖ్య పెంచాలని, మైక్రో ఫైనాన్స్ బారినుంచి మహిళలను కాపాడాలని మహాసభ తీర్మానించింది. జిల్లా నూతన కమిటీ ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా కొండ్రెడ్డి ఈశ్వరమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ పి.సాయిలక్ష్మి, కోశాధికారిగా ఎం.జయంతి, ఉపాధ్యక్షులుగా ఎన్.సత్యశ్రీ, సుజాతమ్మ, సహాయ కార్యదర్శిగా రాధమ్మ, జిల్లా కమిటి సభ్యులుగా చంద్రకళ, నాగమణి, లక్ష్మి, లతారెడ్డి, భారతి, షకీలా ఎన్నికయ్యారు.

ఎంఆర్ పల్లి శ్మశానవాటిక కబ్జా వెనుక డిప్యూటీ మేయర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎంఆర్ పల్లి డివిజన్ పరిధిలోని స్మశాన వాటిక కబ్జా వెనుక నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ ఉన్నారని, ఈ విషయాన్ని తాను బయట పెట్టడంతో తనపై నిందారోపణలు చేస్తున్నారని వైసిపి ఎంఆర్ పల్లి డివిజన్ ఇన్చార్జి శేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధ్యతగల పదవిలో ఉన్న ఆర్సి మునికష్ణ వ్యవహారం చూస్తూ ఉంటే ఒక హిట్లర్, గడాఫీలా వ్యవహరిస్తున్నారని, వైసిపి బీఫామ్ తో వచ్చిన వ్యక్తిని రోడ్డుపై కిడ్నాప్ చేసి అక్రమ పద్ధతిలో డిప్యూటీ మేయర్ గా ఆర్సి మునికష్ణ ఎన్నికయ్యారన్నారు. ఈ ఎన్నికలపై ఢిల్లీ కేంద్రంగా మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్, ఎస్సీ ఎస్టీ కమిషన్ విచారణలు చేస్తోందని, త్వరలో ఆర్సి మునికష్ణకు శిక్ష తప్పదన్నారు. 1986లో పట్టా పొంది, 1991లో అప్రూవల్ చేసుకున్నామని చెబుతున్న శ్రీనివాసుల నాయుడు భార్య నాగరత్నమ్మ, వారి తమ్ముడు భాస్కర్ నాయుడు 2022 నవంబర్లో వారికి కేటాయించిన భూమిని ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ కు అర్జీ పెట్టుకుంటే వారు తిరస్కరించారన్నారు. ఎప్పుడో పట్టా పొంది ఉంటే ఇప్పుడు దాన్ని అడ్డుపెట్టుకొని మనిషి జీవితంలో చివరి మజిలీ అయిన స్మశాన వాటికను కబ్జా చేయాలని చూడడం, వారిని అడ్డుపెట్టుకొని స్థలాన్ని దక్కించుకోవాలని ఆర్సి మునికృష్ణ వారి వెనుక నుండి కథ నడిపిస్తున్నారన్నది అందరికీ తెలుసన్నారు. ఎంఆర్ పల్లి పరిరక్షణ కమిటీ వారే ఈ స్మశాన వాటిక కబ్జా వెనుక ఆర్సి మునికష్ణ ఉన్నారని చెప్పారని, అందుకే ఆయన పేరును బయట పెట్టానన్నారు. తనపై చేసిన నిందారోపణలు నిరూపించాలని, కాణిపాకంలో వచ్చి ప్రమాణం చేయాలని ఆర్సి మునికష్ణను డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆర్ సి మునికష్ణ గడుపుతున్న లగ్జరీ జీవితానికి డబ్బులు ఎక్కడి నుండి వస్తున్నాయో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సద్దాబాబు, జీవరత్నం, మహితా రెడ్డి పాల్గొన్నారు.

నిందలకు ఆధారాలు చూపాలి: ఆర్‌సి మునికృష్ణ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఎంఆర్ పల్లి వద్ద స్మశాన వాటికను తాను కబ్జా చేస్తున్నట్టు మోపిన నిందలకు ఆధారాలు చూపాలని, లేకుంటే శనివారం 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త శేఖర్ రెడ్డి ఇంటి ముందు టెంట్ వేసి నిరసన చేస్తానని తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ ఆర్ సి మునికృష్ణ స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో పట్టాలు పొందిన శ్రీనివాసులు నాయుడు, నాగరత్నమ్మ, భాస్కర్ నాయుడు అనే వ్యక్తులు తన వద్దకు రావడం వాస్తవమేనని, అయితే వారు తీసుకువచ్చిన పట్టా భూమికి సంబంధించి రెవెన్యూ అధికారులను కలవాలని సూచించానన్నారు. ఎంఆర్ పల్లిలోని స్మశాన వాటిక భూమిని కాపాడాలని ఉద్దేశంతో నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్యను కలిసి వినతి పత్రాన్ని ఇచ్చి, స్మశాన వాటికకు రూ.20 లక్షల రూపాయలతో ప్రహరీ గోడను నిర్మించడానికి పనులు ప్రారంభించామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



రైతుల బ్యాంకుగా మారుస్తా : ఛైర్మన్ బత్తిరెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి కాపుగున్నేరి ప్రాథమిక సహకార సంఘ బ్యాంకును నిజమైన రైతుల బ్యాంకుగా మారుస్తానని ఆ సంఘం ఛైర్మన్ బత్తిరెడ్డి స్పష్టం చేశారు. కాపుగున్నేరి ప్రాథమిక పరపతి సహకార సంఘ కార్యాలయం నందు బుధవారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సహకార సంఘం ఆర్థిక లావాదేవీలను రైతులు, ఖాతాదారులకు వివరించారు. సహకార సంఘానికి రావలసిన రూ. కోటి బకాయిని కలెక్టర్ కార్యాలయం నుంచి పొందేలా ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పంట రుణాలు, బంగారు రుణాలు విరివిగా అందజేసి రైతులకు బాసటగా నిలబడతామని భరోసా ఇచ్చారు. సహకార సంఘానికి అనుబంధంగా గోదామును నిర్మించి నవంబర్ లోగా రైతులకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు. గోదాము నిర్మాణానికి ముందుకు వచ్చిన సహకార సంఘం సభ్యులు బొల్లినేని జగన్నాథం నాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మార్మోగాయి.

ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో

రాత్రి అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమైంది. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్లు వేదమంత్రాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.

చక్రస్నానం ఏర్పాట్లను తనిఖీ చేసిన టిటిడి ఈవో

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ జరగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి.వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు.

ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.

చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.

కల్యాణ కట్టలో క్షురకుల సేవలు అభినందనీయం

డిప్యూటీ ఈవో వెంకటయ్య

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు తలనీలాలు సమర్పించేందుకు నిరంతరాయంగా కృషి చేసిన కల్యాణ కట్ట క్షురకుల సేవలు అభినందనీయమని ఆ విభాగం డిప్యూటీ ఈవో వెంకటయ్య అన్నారు. తిరుమలలోని రామ్ భగీచా-2లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. భక్తులు తలనీలాలు సమర్పించేందుకు 1148మంది క్షురకులు సేవలు అందించారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో గత ఏడు రోజుల్లో 2.11 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించగా, నాలుగో రోజున అత్యధికంగా 49,088 మంది భక్తులు తలనీలాలు సమర్పించారని తెలిపారు. ఈ ఏడాది గరుడ సేవ రోజు గత ఏడాది కన్నా పదివేల మంది పైగా భక్తులు అధికంగా తలనీలాలు సమర్పించారని తెలిపారు. నూతన యాత్రికుల వసతి సముదాయం-5లోనూ మూడు షిఫ్టుల్లో 120 క్షురకులు నిరంతరాయంగా సేవలు అందించారని తెలిపారు.

రూ.9.41 కోట్లతో అభివృద్ధి పనులు

టీటీడీ సిఈ సత్యనారాయణ



తిరుమల శ్రీవారికి ఈ ఏడాది నిర్వహించిన బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగంలో రూ.9.41 కోట్లు సివిల్, ఎలక్ట్రికల్, బ్రాడ్‌కాస్టింగ్ విభాగానికి రూ.5.61 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు టీటీడీ సిఈ సత్యనారాయణ తెలిపారు. తిరుమలలోని రాంభగీచా-2లో గల మీడియా సెంటర్‌లో బుధవారం ఉదయం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఇంజినీరింగ్ విభాగం సేవలను వివరించారు.

సిఈ మాట్లాడుతూ, శ్రీవారి వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా బ్రహ్మోత్సవాలకు ఆరు నెలల ముందు నుండి ప్రణళికాబద్ధంగా సివిల్ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం కాటేజీలు, విశ్రాంతి సముదాయాలకు మరమ్మతులు చేసి అందుబాటులో ఉంచామని తెలిపారు. నాలుగు మాడవీధుల్లో భజన మండపాలు, పుష్కరిణికి మరమ్మతులు, గ్యాలరీల ఏర్పాటు, క్యూలైన్లు, తిరుమల రెండు ఘాట్ మరమత్తులు చేసినట్లు వివరించారు. వాహనాల పార్కింగ్ కోసం తిరుమల, తిరుపతిలో పార్కింగ్ ప్రదేశాలను అభివద్ధి చేశామన్నారు.

భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు 20 ప్రాంతాలలో హెల్ప్‌డెస్క్‌లు, పోలీస్ శాఖవారి ఆధ్వర్యంలో 12 మే ఐ హెల్ప్ యు కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయంగా నీరు, విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నామన్నారు. మొదటిసారిగా డిజాస్టర్ మేనేజ్ మెంట్ కు అవసరమైన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచినట్లు తెలియజేశారు. గ్యాలరీలలో మెరుగైన సౌకర్యాలు కల్పించామని, మరుగుదొడ్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ గేట్లు ఏర్పాటు చేశామన్నారు.

ఈఈ - 1 సుబ్రమణ్యం మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగకుండా తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలను అభివద్ధి చేసి, వాహనాలు నిలిపేందుకు మార్కింగ్, ఆయా ప్రాంతాలకు పేర్లు, అందుకు సంబంధించిన సైన్ బోర్డులు ఏర్పాటు చేశామన్నారు. రెండు ఘాట్ రోడ్లలో మరమత్తులు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఇ చంద్రశేఖర్, టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల ఆధికారి డాక్టర్ టి.రవి, ఈఈ వాటర్ వర్క్స్ సుధాకర్ బాబు పాల్గొన్నారు.

రథోత్సవంలో ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో సింఘాల్

నేడు మద్యం, మాంసం విక్రయాలు నిషేధం

అతిక్రమిస్తే చర్యలు తప్పవు: సిఐ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: నేడు అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి సందర్భంగా మద్యం, మాంసం అమ్మకాలపై నిషేధం విధిస్తున్నట్లు బుచ్చి నాయుడు కండ్రిగ సిఐ తిమ్మయ్య పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలను అతిక్రమించి మద్యం, మాంసం దుకాణాలు నడిపితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా మండలంలోని మద్యం, మాంసం, చేపల దుకాణాలు, హోటళ్ళ నిబంధనలు పాటించాలని ఆయన కోరారు. ప్రజలు సైతం గాంధీ జయంతిని పురస్కరించుకొని మద్యం, మాంసానికి దూరంగా ఉంటూ మహాత్ముడు చూపిన అహింసా మార్గాన్ని అనుసరిస్తూ గాంధీజీ అడుగుజాడల్లో నడవ్వాలని సిఐ తిమ్మయ్య పిలుపు నిచ్చారు.

షిప్ బిల్డింగ్ సెంటర్ భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

షిప్ బిల్డింగ్ సెంటర్ భూముల పరిశీలన

ప్రజాశక్తి-వాకాడు: వాకాడు మండలం దుగరాజపట్నం షిప్ బిల్డింగ్ రిపేర్ సెంటర్ భూములను గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, సెంట్రల్ ఇండస్ట్రియల్ బృందం తూపిలిపాలెంలోని ప్రతిపాదిత భూములను బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడు మండల తహశీల్దార్ సయ్యద్ రఫీ, డిప్యూటీ తహశీల్దార్ సయ్యద్ రఫీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, మండల సర్వేయర్ శకుంతల, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే ధ్యేయం

ప్రజాశక్తి - వాకాడు: నెల్లిపూడి సచివాలయం పరిధిలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రసాద్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అభివృద్ధిలో నడుస్తుందన్నారు. వైద్యాధికారి వెంకటరమణ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సుల్లో మహిళలు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం: మండలంలోని, రాయలచెరువులో వెలసిన శ్రీ క్షేత్రం లో కుర్తాల పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి, శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతాజీ రమ్యానందభారతి స్వామిల ఆధ్వర్యంలో పదవ రోజు దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీ చక్రక శక్తి కాళీ దేవికి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించి, అనంతరం పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు పుష్పాలతో శ్రీ చిన్నమస్తాదేవి రూపంలో అలంకరించారు. మంగళ వాయిద్యములు, కోలాట నృత్య ప్రదర్శనలు, ఓం శక్తి నామస్మరణల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు శ్రీ శక్తి పీఠం నిర్వాహకులు అమ్మవారి, పసుపు కుంకుమలు, బంధారాలు, తీర్థ ప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు.

ఇచ్చిన హామీ ప్రకారం డీఎస్సీ: ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్లో ఇచ్చిన హామీ ప్రకారం డీఎస్సీ నిర్వహించిన ఘనత ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ కు దక్కిందని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం పుత్తూరు పట్టణంలోని స్థానిక, వి ఎస్ ఎస్ కన్వెన్షన్ హాలులో మెగా డీఎస్సీ అభ్యర్థులు, నగరి నియోజకవర్గ ఉపాధ్యాయులు గాలి భాను ప్రకాష్ సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నిర్వహించామన్నారు. నగరి నియోజక వర్గంలో 109 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని వారికి ఘన సన్మానం చేసి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి మహేష్ రావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్ఎస్ నాయుడు, మునెయ్య, మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ, మార్కెట్ కమిటీ చైర్మన్ డి ఎన్ గణేష్, మాజీ ఎంపీపీ ఎలుమలై అమ్ములు, జనసేన పి కుప్పయ్య, నగరి నియోజకవర్గ ఇన్చార్జి మెరుపుల, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలం పరిధిలోని పిగిలాం పంచాయతీ కొత్తపాలెం గ్రామం లో కూటమి ప్రభుత్వం వైసిపి నాయకుల కార్యకర్తలపై చేస్తున్న అరాచకాలు, దాడులు అక్రమ కేసులకు దీటుగా వైసిపి డిజిటల్ బుక్ పనిచేస్తుందని బాలాయపల్లి మండలం వైసిపి అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి అన్నారు. బుధవారం వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి వైసిపి డిజిటల్ బుక్ పోస్టర్ను వెందోటి కార్తీక్ రెడ్డి మండల వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట: వైసిపి కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి బుధవారం విద్యానగర్ లోని నేదురుమల్లి కళాభవన్లో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాదర్తి హర్షవర్ధన్రెడ్డి, వేమారెడ్డి ఫణీల్ రెడ్డి, చంద్రారెడ్డిపల్లె మల్లు విజయ సారధి రెడ్డి, సుధా రెడ్డి, తూపిలి నాగార్జున పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వ పథకాలపై పానగల్ లోని రాస్ కేంద్రంలో మహిళలకు బుధవారం అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సూర్యఘర్, టిడ్కో ఇల్లు, ఏపిఎస్ హెచ్ఎల్ పథకాల్లో గృహాలు, రుణాలు ఎలా మంజూరు చేసుకోవాలో వివరించారు. విద్యుత్ భారాన్ని తగ్గించుకునే విధానాలను ఏపి ఎస్ హెచ్ సి ఎల్, టిడ్కో పథక ఎల్ టి ఈ లు శ్రావణి, నాగరాజు, రాస్ ప్రాజెక్టు అధికారి వెంకటేష్, ఎఫ్వోలు సుబ్బారావు, వినోద్, పి ముకేష్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించండి..

ఎమ్మెల్యేకు నిరుద్యోగుల వినతి

ప్రజాశక్తి -కోట: నిరుద్యోగులైన తమకు ఉపాధి కల్పించాలని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నివాసంలో కోట దళితవాడకు చెందిన నిరుద్యోగ యువత బుధవారం వినతిపత్రం అందించారు. కోట మండలం కోట దళితవాడకు చెందిన నిరుద్యోగ యువత గూడూరు ఎమ్మెల్యేకు పలు విషయాలు తెలిపారు. కోట ఆర్టీసీ ప్రాంతంలో గల దుకాణాలు గత 30 సంవత్సరాల నుండి పంచాయతీ వేలం పాట లేకుండా నామమాత్రపు అద్దెతో కొనసాగుతుండటంతో వాటి స్వంత లాభాపేక్షతోనే వ్యవహరిస్తున్నారు. దుకాణాలను వారి ఆధీనంలో ఉంచుకొని, గ్రామపంచాయతీకి గండి కొడుతున్నారని దుకాణాలను బహిరంగ వేలం నిర్వహించి నిరుద్యోగ యువతకు అవకాశాలు ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు.

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు 'స్విమ్స్' క్రీడాకారులు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: కర్నాటక రాష్ట్రం బెల్గాం రాణి చెన్నమ్మ యూనివర్సిటీలో ఈ నెల 4 వ తేది నుండి 7వ తేది వరకు నిర్వహించనున్న సౌత్ జోన్ అంతర విశ్వవిద్యాలయ కబడ్డీ క్రీడా పోటీలకు శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీ క్రీడాకారులను ఎంపిక చేశామని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ నర్సింగ్ కళాశాల నుంచి ఎస్ మనోజ్ కుమార్, ఎం సునీల్ కుమార్, బి నాగార్జున, పి శివరంగా, బి నవీన్ సింగ్ పివెంకట గణేష్, బి ఉదయ్ కుమార్, బి మల్లిఖార్జున, కె భరత్ కుమార్, స్విమ్స్ అల్లైడ్ హెల్త్ సైన్సెస్ నుంచి ఇ శ్రవణ్ కుమార్, ఎం లోకేష్, ఎస్.కె.అమీర్, పి.వెంకటేష్, కె.తేజేశ్వర్ ఎంపిక య్యారు. వీరిని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్వి కుమార్, డీన్ అలోక్సచన, రిజిస్ట్రార్ అపర్ణ ఆర్ బిట్లా, స్పోర్ట్స్ బోర్డు చైర్మన్ కెఆర్ శుభాష్ అభినందించారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

గ్రామ అధికారులకు ఎమ్మెల్యే సూచన

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం పెద్ద పాడేరులో పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అధి కారు లకు సూచిం చారు. బుధవారం గ్రామంలో పెన్షన్ పంపిణీకి హాజరైన ఎమ్మెల్యే ఎదుట గ్రామస్తులు పెండింగ్ సమస్యలను ఆయనకు వివరించారు. గ్రామంలో శ్మశానానికి దారి లేదని, శ్మశానం అధ్వానంగా వుందని స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ఉపాధి నిధులతో శ్మశానానికి దారి సౌకర్యం, శ్మశానం అభివృద్ధి పనులు చేపట్టాలని ఎంపీడీవోకు సూచించారు.

తిరుపతి మార్కెట్ యార్డు చైర్పర్సన్ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ మార్కెట్ యార్డు చైర్పర్సన్గా బాధ్యతలు చేపట్టిన మౌనిక బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు హాజరయ్యారు. మార్కెట్ యార్డు సభ్యులు, స్థానిక నాయకులు మౌనికకు అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యమని నూతన చైర్పర్సన్ పేర్కొన్నారు.

దళితుల సాగుభూమికి పట్టాలివ్వండి..

ఎమ్మెల్యేకు సీపీఎం వినతి



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిక మండలం కుక్కంబాకం రెవెన్యూ లోని సర్వే నెంబర్ 81లో ఉన్న 82 ఎకరాల ప్రభుత్వ భూమిలో స్థానిక దళితులకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు పెద్దపాలెడుకు పింఛన్ల పంపిణీ సందర్భంగా వచ్చిన ఎమ్మెల్యే ఆదిమూలంను కోరారు. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు నలుగూరి రమణయ్య, బాల గురవయ్యలు మాట్లాడుతూ కుక్కం బాకం రెవెన్యూలోని 82 ఎకరాల ప్రభుత్వ భూమిని స్థానిక దళితులకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పట్టాలి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. స్థానికేతరులు కొందరు అక్రమంగా ఈ భూములు పొందాలని చూస్తున్నారన్నారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు కొందరు అక్రమంగా పొందాలని చూశారని, సిపిఎం పోరాటాల ఫలితంగా ఆ భూమిని స్థానిక దళితులు స్వాధీనంలోనే వుందన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూస్వాములు, ధనవంతులు ఎలాగైనా ఈ భూమిని తమ సొంతం చేసుకోవాలని మళ్లీ టిడిపి నాయకులతో పైరవీలు చేస్తూ దళితులపై అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వ భూమి 82 ఎకరాలను పేద దళితులకు పంపిణీ చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యేలోపు దళితులు ఐక్యంగా సాగు చేసుకోవాలని రమణయ్య, బాల గురవయ్య తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కుక్కంబాకం గ్రామ దళితులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణయ్య, కృష్ణమ్మ, మల్లమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

వాటర్ ప్లాంటును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగళ్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ యడంవారిపల్లిలో నూతన వాటర్ ప్లాంట్ను ఎమ్మెల్యే పులివర్తి నాని బుధవారం ప్రారంభించారు. యడంవారిపల్లి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తుడా , పంచాయతీ నిధులు సుమారు 10 లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన నూతన వాటర్ ప్లాంట్ శిలాఫలకాన్ని ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి మోటార్ను ఎమ్మెల్యే ఆన్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే తాగు నీటిని బిందెలు ద్వారా మహిళలకు పంపిణీ చేశారు. యడంవారిపల్లిలో ప్రజలకు తాగు నీరు అందించాలని దృఢ సంకల్పంతో వాటర్ ప్లాంట్ ప్రారంభించారని ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. గ్రామంలోని స్కూలు, అంగన్వాడీ కేంద్రంను ఎమ్మెల్యే పరిశీలించి సమస్యలను అక్కడికక్కడే జిల్లా డిఇవో దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీతో రైతులకు మేలు: ఏడీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : కేంద్ర ప్రభుత్వం చొరవతో జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ప్రయోజనం చేకూరిందని వ్యవసాయ శాఖ ఏడీ గోపీ నాయక్ పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుపై బుధవారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ పనిముట్లు, ట్రాక్టర్లు, తదితరాలపై జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో ప్రయోజనం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిడిఓ మోహన్ , గూడూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ రమేష్ , జీఎస్టీ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టి తగ్గింపుతో సామాన్య ప్రజలకు తక్కువ ధరలకే వస్తువులు సమకూరుతాయని వ్యవసాయ అధికారి షణ్ముగం తెలిపారు. మండల కేంద్రంలో బుధ్ధ వారం బజారు వీధిలోనీ ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మండల ప్రెసిడెంట్ సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో షాపులకు వెళ్లి జీఎస్టీ తగ్గింపు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ సచివాలయ కార్యదర్శులు, గ్రామాలలో జిఎస్టి తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎన్ కండ్రిగ కూటమి నాయకులు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

వెంకటగిరి టౌన్: బాలాయపల్లి మండలంలోని పలు గ్రామాలలో బాలాయపల్లి మండలం వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు జీఎస్టీ తగ్గింపై కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ డైరెక్టర్ పి అనసూయ, డిప్యూటీ సేల్ టాక్స్ ఆఫీసర్ మేఘనాథ్, ఎగ్జిక్యూటీవ్ టాక్స్ అసిస్టెంట్ సి సంతోష్, , రైతులు పాల్గొన్నారు.

బాలాయపల్లి : మండలం లోని హస్తకావేరి, కామకూరు గ్రామాల్లో బుధవారం సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనసూయ, మేఘనాథ్, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

నాయుడుపేట: జీఎస్టీ తగ్గింపుతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. జిల్లా వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో నాయుడుపేటలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం జీఎస్టీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రామిరెడ్డి, డిస్ట్రిక్ మైక్రో ఇరిగేషన్ అధికారి చెన్నారెడ్డి, నాయుడుపేట మండల వ్యవసాయ అధికారి జోగిగణేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, పరికరాలపై పన్ను శాతాన్ని తగ్గిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చిన సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్ పై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నుంచి రైతులు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. తగ్గిన పరిపరాలను కొనుగోలు చేసి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ స్వరాజ్యలక్ష్మి, ఏఈవో హరిబాబు నాయక్, జీఎస్టీ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీవో పెంచల శ్యామ్, ఏడీఏ రమేష్ రెడ్డి, ఏవో సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు లేని నియోజకవర్గం చంద్రగిరి: ఎమ్మెల్యే

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాశక్తి -చిన్నగొట్టిగల్లు: చంద్రగిరి నియోజక వర్గాన్ని సమస్యలు లేని నియోజక వర్గంగా తీర్చిదిద్దు తున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. చిన్న గొట్టిగల్లు మండలంలో ఆయన బుధవారం పర్యటిం చారు. స్థానిక జంగామాండ్లపల్లి గ్రామ సచి వాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గాన్ని ప్రజా సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో చిన్నగొట్టిగళ్లు మండలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఒక్క జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 48.80లక్షల రూపాయలతో 5 అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. జంగావాండ్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు 317 మందికి, తల్లికి వందనం 174 మందికి, దీపం పథకం 25 మందికి, గోకులం షెడ్లు 25, అన్నదాత సుఖీభవ ద్వారా 979 లబ్ధిదారులకు పథకాలు అందించామన్నారు. ఇంటి పట్టాలు మంజూరు కోసం 39 అర్జీలు స్వీకరించారు. అన్ని పంచాయతీలలో, గ్రామాలలో శ్మశాన వాటికలకు స్థలాన్ని గుర్తించి మంజూరు చేస్తామన్నారు. వైసిపి పాలనలో చిన్నగొట్టుగళ్లు మండలం అభివృద్ధి చెందలేదని, నాయకులు, అధికారుల సమన్వయంతో మండలంలో మండలంలో సంక్షేమ పథకాలు అందని వారు వారి సమస్యను అధికారుల వద్దకు తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, అధికారులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -దొరవారిసత్రం : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూచించారు. మండల పరిధిలోని మావాళ్లపాడు గ్రామ పంచాయతీలో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వి శ్రీనివాసులునాయుడు, మనోహర్ రెడ్డి, ఉదయ్, రమణయ్య, ప్రసాద్ నాయుడు, విజయకుమార్ తహశీల్దారు సైలకుమారి, ఎంపిడివో గోవర్ధన్, ఏపిఎం మునిరజా పాల్గొన్నారు.

చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టుగల్లు మండలం తిప్పిరెడ్డిగారిపల్లి పంచాయతీ కుమ్మరపల్లి బీసీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు.

గూడూరు టౌన్: గూడూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో పెన్షన్ల పంపిణీలో తిరుపతి ఎంపీ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 24 సొసైటీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి, చెన్నూరు నీటి సంఘం అధ్యక్షులు యారమాపు హేమ కుమార్ రెడ్డి, శ్రీ కాంత్ రెడ్డి, అల్లం కృష్ణయ్య , శ్యామల, శైలజ, శేఖర్ పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం పెద్ద పాడేరు గ్రామంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పింఛన్లు అందించారు. ఈ సందర్భంగా నాలుగు సంవత్సరాలుగా పక్షవాతంతో మంచం మీద ఉన్న లబ్ధిదారులకు వికలాంగుల పెన్షన్ మాత్రమే అందిస్తున్నారని వారి కుటుంబాన్ని పర్యవేక్షించి వారి కుటుంబానికి 15 వేల రూపాయలు పెన్షన్ ఇప్పించాలని ఎంపీడీవో మూతికి ఎమ్మెల్యే సూచించారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని రాణి పేటలో పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాజీ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్, నాయకులు నరసింహులు ,కృష్ణకుమారి, తిరుపాలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పుత్తూరు మున్సిపాల్టీ, మొదటి వార్డులోని , మిట్టపల్లూరు, కొత్త తిమ్మాపురం గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు, రాష్ట్ర వన్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు, నగరి నియోజకవర్గం , 3వ క్లస్టర్ చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీసీ సెల్ కార్యదర్శి సంతోష్, టీడీపీ వార్డు మాజీ అధ్యక్షులు మురగేష్ రెడ్డి పాల్గొన్నారు.

వాకాడు: వాకాడు మండలం నెల్లిపూడి సచివాలయం పరిధిలోని నెల్లిపూడి గ్రామంలోని గిరిజనవాడలో ఎంపీడీవో ఎం సాయిప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : కేబీఆర్ పురం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణ చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు అరవ బాలాజీ , పుత్తూరు మండల కార్యదర్శి వెంకటేష్ పరమేశ్వరమంగళం సింగిల్ విండో అధ్యక్షులు మోహన్ రాజు, యూనిట్ ఇన్ఛార్జి వెంకటరమణ రాజు, బూత్ ఇన్ఛార్జి సుబ్రమణ్యం, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసింహులు, సొరకాయలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

గూడూరులో రక్తదానం చేస్తున్న దాతలు

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన దినోత్సవం సందర్భంగా గూడూరులోని మెడిపల్స్ బ్లడ్ సెంటర్ రక్తదాన శిబిరం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, రక్తదానం చేసిన ప్రగతి సేవా సంస్థ ఉపాధ్యక్షుడు బండి ధనుంజయ రెడ్డి , రమేష్ బేకరీ అధినేత రమేష్, కోట వెంకటేశ్వర్లు , అక్షయ్, రక్తదానం చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ మామడూరు రాధయ్య , పీడీ కరిముల్లా , వాచ్ షాప్ రాము, మెడి పల్స్ బ్లడ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్: జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ పుత్తూరు వ్యవస్థాపక అధ్యక్షులు కోనేటి రవి రాజు ఆధ్వర్యంలో వడమాలపేట మండలం ఎస్విపురం టోల్ ప్లాజా వద్ద బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయ శ్రీ బ్లడ్ బ్యాంక్, తిరుపతి సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించారు.పుత్తూరు లో ఈ సందర్భంగా 21 మంది రక్తదానం చేశారు. ముఖ్య అతిథులుగా ఐటీ మేనేజర్ శరత్ జిత్ సింగ్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అమిత్ యాదవ్, టోల్ మేనేజర్ ధర్మపాల్ యాదవ్ పాల్గొని రక్తదాన దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో షిఫ్ట్ మేనేజర్స్ దొమ్మరాజు, సుమన్ రాజు, మధు, హాస్పిటల్ మేనేజర్ హరికృష్ణ, యస్వంత్ తో పాటు టోల్ ప్లాజా సిబ్బంది మేనక, విజయ, లోకేష్, పురుషోత్తం, వాసు పాల్గొన్నారు.

చంద్రగిరి: అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని తిరుపతి ప్రసూతి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రసన్న కుమార్ ఠాగూర్ అన్నారు. చంద్రగిరి మండలం స్వమెక్స్ కార్యాలయంలో రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన కార్యక్రమంలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్నకుమార్ ఠాగూర్, స్వమెక్స్ సీఈఓ సంగీతం విశ్వనాథ్, స్వమెక్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయ్ కుమార్కు ఘన సన్మానం



విజయకుమార్ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి -రామచంద్రాపురం: తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన పివిపురం పంచాయతీ గంగ మాంబ పురానికి చెందిన పసుపులేటి విజయ్ కుమార్ను స్థానిక టిడిపి నాయకులు ఎం తిరుమలరెడ్డి, సి జనార్ధన్ చౌదరి, నూనె రాజేష్ లు ఘనంగా సన్మానించారు. బుధవారం తిరుచానూరు వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీ బాధ్యతలు చేపట్టింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టిన పసుపులేటి విజయ్ కుమార్ను పలువులు టీడీపీ నాయకులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ పసుపులేటి విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేస్తామన్నారు. దళారీల వద్ద రైతుల మోసపోకుండా ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. తనను మార్కెట్ కమిటీ డైరెక్టరుగా నియమించినందుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని), ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, మండల టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

క్రైం న్యూస్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడిన ఘటన మండల పరిధిలోని నెల్లబల్లి జాతీయరహదారిపై బుధవారం చోటు చేసుకొంది. నాయుడుపేటకు చెందిన శీనయ్య, రియాజ్ లు మోటార్ సైకిల్ పై సూళ్లూరుపేటకు వెళుతుండగా వారి వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. దీంతో వారు గాయపడ్డారు. విషయం తెలుసుకున్న స్వర్ణ టోల్వే అంబులెన్సు సాయంతో క్షతగాత్రులను నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నీటిలో పడి యువకుడి మృతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని ఆదిశంకర కళాశాల సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న నీటి గుంతలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. గూడూరు రూరల్ ఎస్ ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు గూడూరు పట్టణానికి చెందిన అత్తివరం రవీంద్ర (23) గా గుర్తించామన్నారు. రవీంద్ర స్నేహితులతో కలిసి వెళ్లాడన్నారు. అండర్ బ్రిడ్జి దగ్గర వున్న నీటిలో పడి ప్రమాదవశాత్తు మరణించాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వీఆర్ఏలకు చీరలు పంపిణీ చేస్తున్న తహశీల్దారు

వీఆర్ఏలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -కోట : కోట మండలం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో బుధవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గ భవాని చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. అనంతరం తహశీల్దారు కటారి జయ జయరావు చేతుల మీదగా వీఆర్ఏలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ మాట్లాడుతూ హిందువుల పవిత్రమైన ఉత్సవాల్లో దసరా ఒకటని అందులోభాగంగా విజయదశమి పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి, కోట మండల ప్రజలు సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

పోరుబాట పోస్టర్ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

పోరు బాట పట్టండి..

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 7వ తేదీన ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే పోరుబాటను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బుధవారం పోరుబాట సన్నాహక సమావేశం నిర్వహించారు. పోరాడితే తప్ప సమస్యలు పరిష్కారం కావని ఫ్యాప్టో డివిజన్ నాయకులు బి మురళీకృష్ణ, తీగల వెంకటయ్య, శ్రీనివాసులు స్పష్టం చేశారు. కరపత్రాలను ఆవిష్క రించారు. దేవేంద్ర, వెంకటాద్రి, సుధాకర్, భారతి ,గుమ్మడి మురళి, ఉదయ్ కుమార్, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

హోమియో వైద్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్యులు

ఇఎస్ఐలో హోమియో వైద్యంపై అవగాహన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి ఈఎస్ఐ ఆస్పత్రిలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.శ్యాంబాబు ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్లో భాగంగా బుధవారం 'హోమియో వైద్యం'పైన, విష సర్పాలు లాంటివి కరిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియచేస్తూ అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు మాట్లాడుతూ ఈఎస్ఐకి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్స్, సిబ్బంది తోడ్పాటు ఇవ్వాలని కోరుతూ, ఆసుపత్రిలో మరిన్ని వైద్య సేవలు పెంచేందుకు కషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ ఏవిఎస్.ప్రసాద్, డాక్టర్లు పి.పద్మహస్త, ధనుంజయ రెడ్డి, సోనియా, స్వర్ణ, దిలీప్, హోమియో డాక్టర్ గాయత్రి పాల్గొన్నారు.

కెవి చౌదరికి సత్కారం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.వి చౌదరిని బుధవారం తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో శాలువా తో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చారు. తిరుపతికి చెందిన కె.వి చౌదరి రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం పట్ల తమకెంతో సంతోషకరంగా ఉందని తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మోహన్ కుమార్ రాజు, కార్యదర్శి వాసుదేవన్ తెలిపారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ అభివృద్ధికి కె.వి చౌదరి ఎంతో కషి చేశారని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కావడం వల్ల చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వారధి లాగా ఆయన సేవలు అందిస్తారని పేర్కొన్నారు. తిరుపతిలో వ్యాపారులకు మంచి పేరు ప్రఖ్యాతులు రావడానికి కారణం కేవీ చౌదరి ఎంతో కష్టపడి పనిచేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా జిఎస్టి ప్రవేశపెట్టినప్పుడు వ్యాపారులకు ఉన్న ఎన్నో అనుమానాలను అధికారులతో చర్చించి పరిష్కరించిన ఘనత కె.వి. చౌదరి దక్కుతుందన్నారు. తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ కోశాధికారి అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు మలిశెట్టి రవి, చక్రపాణి, శ్రీధర్, మధుసూదన్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టండి : కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: నగరంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని బైరాగిపట్టెడ, భగత్ సింగ్ కాలని, హథీరాంజి కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. 'చెత్త సేకరణ వాహనం నిత్యం వస్తోందా? మీరు చెత్త ఎలా ఇస్తున్నారు? డ్రైనేజీ కాలువలు శుభ్రం చేస్తున్నారా?' అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిత్యం ఒక సమయం ప్రకారం చెత్త వాహనం ఇంటింటి చెత్త సేకరణకు వెళ్ళేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మున్సిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ ఉన్నారు.